హారతికర్పూరంలా
జీవితాన్ని
కరిగించిన
ఆమెకు తెలిసిన
వాస్తవం!

# అవాంతరం




కసుక్కున దిగాయి... బలమైన పంజాలు ఆమెలోకి!

అవి క్రూరమైన మృగానివి కాదు - ప్రాకృతికాలే అసలే కాదు. అది ఓ మగాడు ఆడదాన్తో ఆడుకునే ఆసన్న సమయం.

ఓ అబలను కబళిస్తున్న పైశాచిక ఆనందం! చివ్వున ఫౌంటెన్‌లా చిమ్మింది ఆమె అధరాల్లోంచి రుధిరం.

దాన్ని చప్పరిస్తూ తన్మయత్వంలో తేలిపోతున్నాడతడు.

''అమ్మా'' గుండెల్లోంచి ఎగదన్నుకొస్తున్న యంవంబాధని నాలుకతో అదిమిపెట్టింది బలవంతంగా.

పావుగంట గడిచాక పై పని పూర్తయిందన్నట్లు మరికాస్త క్రిందకి జారాడు తృప్తిగా.

ఆమె ఎత్తయిన ఎద కలశాలు పచ్చి పుళ్లుగా మారుతున్నాయి. ఇక అణచుకోలేకపోయింది. అల్లల్లాడి పోతూ కెవ్వున వేసిందో గావుకేక.

అప్పుడు పైకెత్తాడు తలను మాత్రమే!

చూశాడామెకేసి సీరియస్‌గా ఆ లోయల్లోంచి.

ఆ కేక తను చేస్తున్న పనికి అంతరాయమైనట్లు!

అతడి కళ్లనిండా పరుచుకుపోసాగాయి... ఎర్ర జీరలు... జెర్రెల్లా!

అతగాడికోపమొస్తే... అక్కడేకాదు పిచ్చికుక్కలా వొళ్లంతా కరిచేస్తాడని ఆమెకి తెలుసు..

వాడు అతి క్రూరమైన శాడిస్టు.

వాడేకాదు. ఈ గుర్నాథం కంపెనీకి వచ్చే ప్రతి మగాడూ విషజ్వాలలతో ఆడదాన్ని దహించే రాక్షసుల్లాంటివాళ్లే!

అయినా వెదుక్కుంటూ సాహితి అక్కడికే వచ్చింది.

ఆమె అవసరం అలాంటిది.



వేరే కంపెనీల్లో అయితే ఆ తెల్లార్లూ తన కంటిపై రెప్ప పడనీకుండా వొళ్లంతా హూనం చేసినా, పనంతా అయ్యాక మాత్రం పదో పరకో ఆమె చేతిలో వుంచేందుకు మాత్రం వంకాయల బేరంలా గీసి గీసి అందులో ఒకటీ అరా తగ్గించి ఆమె చేతిలో కుక్కేది కాకుండా, ఉమ్మేస్తూ, బండ బూతులు తిడుతూ వెళ్తారు.

రాత్రంతా పచ్చడిలా చితక్కొట్టేసిన ఆమె

వొంట్లోని నరనరాలు రికవర్ అయ్యేందుకు కనీసం నెలరోజులైనా ఆమె నరకయాతన అనుభవించక తప్పదని ఆ విటులకు తెలీదేమో!

కానీ ఈ గుర్నాదం కంపెనీకి వచ్చే శాడిస్టులు అలా కాదు. అడిగినంతా మొహాన పడేస్తారు.

ఆ డబ్బుతో ఓ నెలరోజులపాటు బన్నూ, టీ తాగి బ్రతకొచ్చు!

ఆట బొమ్మలా ఏ పార్టుకి ఆ పార్టు విడదీసి వాళ్లలా క్రీడించినా - ఛస్తే నోరెత్తి అరవకూడదని సాహితికి తెలుసు.

పెదవులను దాటి ఏమాత్రం శబ్దం బయటకు వచ్చినా వాళ్లల్లో కసి మరింత పెరిగిపోయి మేనీటర్‌లా మారిపోతారనీ తెలుసు!

సూరీడు... అదృష్టవంతుడు. ఇలాంటి ఘోరకృత్యాల్ని చూడలేకే, తన డ్యూటీని పర్మనెంట్‌గా, డైటైమ్స్ ఫిక్స్ చేసుకుని సందె చీకట్లు అలుముకోకముందే పడమటి కొండల్లో వున్న తన గొటిలోకి వెళ్లి నిదరోతాడు హాయిగా!

పాపం చందురుడు అమాయకుడు, పిరికివాడూ కనకే రాత్రంతా కంటిపైరెప్పేయకుండా పైశాచికాలకు ప్రత్యక్ష సాక్షిగా, మూగగా, బరువుగా జీవితాన్ని లాక్కొస్తున్నాడు.

అందుకే... చందన్ అంటే సాహితికి చాలా ఇష్టం.

పస్తులున్న రోజులు, ఆకలి గుర్తు రాకుండా ఆరుబయట పడుకుని, ఆకాశం వంక చూస్తూ ఆ జాబిల్లితో మనసులోనే ముచ్చట్లాడ్తూ తెల్లారేది కూడా తెలీకుండానే గడిపేసేది సాహితి.

తూరుపు కనుమల్లోంచి, భాస్కరుడు డ్యూటీకెక్కక ముందే ఆ శాడిస్టు లేచాడు. సాహితి పైనుండి.

కొక్కేనికి తగిలించి వున్న ప్యాంటు షర్ట్ వేసుకున్నాడు.

ఆమె శరీరంలో ఏ కీలుకా కీలు కదపడానిక్కూడా వీల్లేకుండా బిగుసుకుపోయి వుంది. శవానికి మల్లే!

బలవంతంగా ఏ భాగాన్ని కదిలించాలన్నా ప్రాణం పోతున్న యమబాధతో కంపించిపోతోంది చిగురుటాకులా!

జీవచ్ఛవంలా పడుకున్న చోటునుండే అతగాడికేసి చూస్తోంది బిచ్చగత్తెలా! అతడు హడావిడిగా షూ లేస్ గట్టిగా బిగించుకుంటూ జేబులోంచి ఓ పచ్చనోటు తీసి ఆమె పైకి విసిరేశాడు పీనుగపై చిల్లర చల్లినట్టు!

అమృత భాండంలా అతి పవిత్రంగా దాన్నందుకుంటూ...

''ఇది చాలదు'' అంది.

చిట్లి బూరెల్లా వాచిన ఆమె పెదాల్లోంచి ముద్దముద్దగా విన్పడిందా మాట!

వెనుదిరిగెళ్లబోతున్న అతడు జేబులోంచి మరో యాభై నోటును తీసి విసిరేశాడు.

అది చూసిన ఆమె సంతోషించలేదు.

పైకి చెప్పుకోలేని ఆవేదన ముఖమంతా పరుచుకుని వుంది నీలి నీడల్లా!

''నాకు ఇంకొక పెద్ద నోటు కావాలి!''

రెచ్చిపోయాడామాటతో!

అసలే! ఆమె రాత్రి చేసిన ఆక్రందనతో అవయవాల్ని నముల్తున్న కంటిన్యూటీ దెబ్బతినడంవల్ల అతడికింకా సాహితిపై కోపం తగ్గలేదు.

అంతే! విసురుగా పరుగెట్టుకొచ్చి బూటుకాల్తో ఫెడీల్మని బలంగా ఒక్క తన్ను తన్నాడు ఆమె డొక్కలో!

''కుయ్యో!''మంటూ ఎగిరి ఎదురు గోడకు కొట్టుకుని కుప్పలా పడిపోయింది కుక్క పిల్లలా!

''నువ్వేం సిన్మా యాక్టర్‌వనుకున్నావటే లం...

ఇన్నాళ్ళూ ఇచ్చిందాన్తో కళ్లకద్దుకుని మరీ తృప్తిపడేదానివి. ఇప్పుడేం మాయరోగమొచ్చిందే... పీకి పీకి పీడిస్తున్నావ్!'' అంటూ వీధిగుమ్మం దాటుతూ వెనుదిరిగి మరో వంద\ కాగితాన్ని విసిరెళ్లిపోయాడు.

దాన్ని చూడగానే సంబరపడిపోయింది సాహితి... అంత బాధలోనూ!

నించోడాన్కి ఓపిక లేకపోతున్నందున అవిటిదాన్లా దేక్కుంటూ వెళ్లి ఆ కాగితాన్నందుకుంది.

ఆమె కళ్లల్లోంచి బొట్లు బొట్లురాల్తున్నాయి. అవి అశ్రువులో - ఆనందభాష్పాలో ఆమెకే తెలియని ఉద్విగ్నత.

చేతిలో వున్న డబ్బునంతా మరోమారు లెక్కపెట్టుకుంది. రెండు వందల యాభై!

నగ్నంగా వున్న సాహితి లేచి నించుంది. మూలన కుప్పగా పడివున్న చీరను చుట్టుకుని ఆ వెనుకే వున్న తన పాకవైపు కదిలింది గోడను ఆసరా చేసుకుంటూ!

తంతే ఊడిపోయేలా వున్న ఆ తలుపులాంటి తడికెకు చుట్టిన కిలుంపట్టిన చిన్న తాళం కప్పని ఊడదీసి లోనికెళ్లింది.

కుక్కిమంచం క్రిందనున్న పాత ట్రంక్ పెట్టెని లాగి, అందులో రెండు నలిగిన చీరల క్రింద దాచుకున్న రూపాయినోట్లను లెక్కించి జాగ్రత్తగా బొడ్లో దాచుకుంది.

ఆమె వదనంలో హాసరేఖ అనుకున్న డబ్బు సమయానికి అందినందుకు.

చక్కగా జడేసుకోవాలనిగానీ, నీట్‌గా ముస్తాబవ్వాలనిగానీ ఆమెకన్పించలేదు.


వొళ్లంతా మంటలు, పుండుపై కారం జల్లినట్లు భగభగమని మంటలు.

కాష్టంపై బ్రతికున్న మనిషిని తగలెడ్తున్నట్లు మంటలు.

మునివ్రేళ్లని ముందుకు మడిచి, చెరిగిపోయిన జుత్తును సరిచేసుకుంది.

ముట్టుకుంటే ఒరిగిపోయే ఆ పాకకి మళ్లీ జాగ్రత్తగా తాళాన్ని బిగించి, బరువుగా కాళ్లీడ్చుకుంటూ నడవసాగింది కుష్టురోగిలా! అప్పటికే ఎండ చుర్రుమంటూ మాడును మాడ్చేస్తుంది.

తలెత్తి సూర్యుడికేసి చూసింది సాహితి!



పదో పదకొండో అయ్యుంటుంది. తనలో తనే చెప్పుకుంది పిచ్చిదాన్లా!

మొన్నటివరకు టైమ్‌కోసం అలవాటుగా తన రిస్ట్‌వంక చూసుకునేది.

అది బోసి చెయ్యి అని తెల్సి గతం గుర్తుకు వచ్చేది!

అంతే ఆ క్షణంనుండి గండిపడ్డ చెరువులా ఆమె కంటిలోని తడి పూర్తిగా ఆవిరయ్యేంతవరకూ పొంగి పొర్లుతుండేవి కన్నీళ్లు!

మళ్లీ ఆ గాయం మాన్పేందుకు కాలం నడుం కట్టుకోక తప్పదు.

నడిచే ఓపిక లేనందున వెళ్లి బస్సెక్కాలనుకుంది. వెళ్లి ఓవారగా నించుంది బస్టాప్‌లో!

బొడ్లో వున్న డబ్బుమూట పొత్తికడుపుకి గుచ్చుకుంటోంది.

ఈ డబ్బులో బస్సు టిక్కెట్టుకి ఖర్చుచేస్తే అక్కడ కట్టేందుకు తగ్గుతుందేమో! ఇహ కాలికి పని కల్పించక తప్పలేదు.

దాహంతో ఎండిన పెదవుల్ని నాలుకతో తడుపుకోవాలనుకుంది.

చిట్లిన ఆ పెదవికి తడి తగలగానే పుండ్లయిన పెదవులు భగ్గుమన్నాయి షాక్కొట్టినట్టు.

చివ్వున చిప్పిల్లాయి. ఆమె కళ్లలోంచి కన్నీళ్లు. గుర్తొచ్చిందామె గతం... మరోసారి!

★ ★ ★

నా కూతురుకేం బంగారు బొమ్మ! గొప్ప కోటీశ్వరుడికిచ్చి ఘనంగా పెళ్లి జరిపిస్తాను. ఈ వీధిలోని ప్రతి ఇంట పొయ్యిలో పడుకున్న పిల్లి మళ్లీ లేవకుండా పదహారు రోజుల పండుగ అయ్యేంతవరకూ మూడు పూటలా విందు వినోద కార్యక్రమాలు అట్టహాసంగా అరేంజ్ చేస్తాను.

చూసేవాళ్లందరూ ముక్కున వ్రేలేసుకోవాలి! "ఔరా ఈ పరంధామయ్య కూతురు పెళ్లికి డబ్బును మంచినీళ్లలా ధారపోస్తున్నాడేవ్టీ! అని" కచేరీలో కూర్చుని వున్న పెద్దలందరితో గర్వంగా చెబుతున్న అతను అడుగుల చప్పుడికి తలత్రిప్పి చూశాడు.

సాహితి... అప్పుడే కాలేజ్‌నుండి వస్తోంది... దిగాలు ముఖంతో.

డూమ్‌లైట్‌లా వికసించక డిమ్‌గా అమ్మాయి మోము చిన్నబోవడం గమనించి ఆదుర్దాగా లేచి ఎదురొచ్చాడు ఏమైందంటూ.

"లేచిపోదామంటున్నాడు నాన్నా నా క్లాస్‌మేట్ రవి... ఈ రాత్రికే" అనాలనుకుంది.

కానీ ఎలా చెప్పగలదు. అతడో రిక్షా తొక్కుకునేవాడి కొడుకు.

అదే ధనవంతుడే అయితే చిటికెలో నా ఎత్తు బంగారాన్ని తూచి ఇచ్చి మరీ పెళ్లిచెయ్యగలడు... నాన్న!

ఆలోచిస్తూ మౌనంగా గదిలోకెళ్లిపోయింది సాహితి!

రేప్రొద్దున్నే ఆంజనేయస్వామి గుళ్లో రవి అక్కకూతురితో అతడి పెళ్లి జరిగిపోతుంది. అందుకే వేగిరపడుతున్నాడు. ఈ రాత్రి ఎట్టైనా లేచిపోదామని! లేకుంటే తెల్లారేలోపల చచ్చిపోతానని!

రవి మాటమీద నిలబడేవాడని తనకు తెల్సు! ఒకరికొకరం తోడు లేకుంటే తామిద్దరమూ బ్రతకలేమనీ తెలుసు.

ఆ రాత్రంతా బాగా ఆలోచించింది. కట్టుబట్టల్తో రవితో వెళ్లిపోయింది.

కోడి కూయకముందే గుప్పుమంది ఈ వార్త వూరంతా.

కూతురికోసం వెతకడం మొదలుపెట్టాడు.

మగాడోరోజు తెలిసింది. తిరుపతిలో పెళ్లి చేసుకున్నారని! అక్కడే కాపురం చేసుకుంటున్నారనీను.

విచ్చలవిడిగా డబ్బులు వెచ్చించాడు పరంధామయ్య. ఆ రవిగాడ్ని అక్కడికక్కడే సఫా చేసెయ్యమన్నాడు.

అందుకోసమే కాసుక్కూర్చున్న గూండాలు జేబులు నింపుకుని - రిక్షా తొక్కుతున్న రవిని చంపి ముళ్లపొదల్లో పడేసి వెళ్లిపోయారు.

సాహితికి తెల్సిపోయింది. ఈ ఘోరం చేయించింది తన తండ్రేనని.

పరుగున వెళ్లి భర్త శవాన్ని చూడగానే అక్కడికక్కడే పడిపోయింది స్పృహతప్పి!

ఒకావిడ కార్లో రావడం, ఇది మా బంధువుల పిల్ల అంటూ ఊరవతల వున్న బంగళాలో బసచేసి వున్న గుర్నాధానికి అమ్మేయడం... ఓ శాడిస్ట్ ఆమె గదిలోకి ప్రవేశించి నీళ్లు ముఖంపై చల్లేంతవరకూ సాహితికి తెలీదు. తను హైదరాబాద్‌లో ఓ మురికి కూపంలాంటి ఇంట్లో పడి వున్నానని! దారుణంగా బలైపోయింది ఆ విటుల కామాగ్నికి.

పరంధామయ్య మాత్రం... రవి మరణంతో తన కూతురు తప్పకుండా ఇంటికి తిరిగి వస్తుందనే నమ్మకంతో వాకిట్లోనే కూర్చుని ఎదురు చూసేవాడు.

తల్లిలేని బిడ్డ! ఈ చేతుల్తో పెంచి, పెద్దదాన్ని చేశాడు. చనిపోతున్న భార్యకిచ్చిన మాట కారణంగా మళ్లీ పెళ్లనేదే చేసుకోకుండా అలానే వుండిపోయాడు - కూతుర్ని ఎలాగైనా గొప్పింటి కోడల్ని చెయ్యాలనే ఆశయంతో!

కానీ! రోజురోజుకీ తన ఆశ అడుగంటి పోవడంతో అదే మనో వ్యాధితో మంచంపట్టి అర్ధాంతరంగా కన్నుమూశారు పరంధామయ్య!

శ్లేష్మంలో ఈగలా బయట ప్రపంచంతో సంబంధం లేకుండా చీకట్లోనే మ్రగ్గిపోతున్న సాహితికి అప్పుడు తెలిసింది తన కడుపులో రవి ప్రతిరూపం రూపు దిద్దుకుంటోందని.

నెలలు నిండడంతో గుర్నాధం కంపెనీ నుండి తరిమేశారు.

పంజరంలోంచి బయటపడ్డ చిలుకలా తన ఊరికి వెళ్లింది.

తండ్రి చనిపోవడం, ఆస్తిపాస్తులన్నీ దాయాదులు చేజిక్కించుకోవడం... ఎవరూ

## పొదుపు



''ఏరా పొదుపుమీద వ్యాసం రాయమంటే రాయలేదు?'' అడిగాడు మాస్టారు.

''రాద్దామనే అనుకున్నానండి. కానీ బలపం అరిగిపోతుందని రాయలేదండి'' ఠక్కున చెప్పాడు రాము.

- అబ్దుల్ గఫ్ఫార్ (మోర్తాడ్)

తననను ఆదరించక ఛీకొట్టడంతో నిరాశతో వెనుదిరిగింది.

కడుపు తీపికోసం బ్రతకాలన్పించడంతో మళ్లీ ఆ వృత్తికే అంకితమైపోయింది. కానీ పుట్టిన పాపను మాత్రం ఆ పాపకూపంలో వుంచకుండా ఊహ తెలీగానే హాస్టల్లో వుంచి చదివించసాగింది. దాన్నైనా గొప్పదాన్ని చేయాలనే దృక్పథంతో.

అప్పుడప్పుడు తనే వెళ్లి చూసి వస్తుందే తప్ప పాప హారతినెప్పుడూ ఇంటికి తీసుకురాలేదు. తన ఫ్లాష్‌బ్యాక్ చెప్పనూ లేదు.

హారతి తండ్రి ఆమె చిన్నతనంలో యాక్సిడెంట్‌లో చనిపోయాడనీ, తల్లి మాత్రం ఎక్కడో ఓ చిన్నపాటి క్లర్క్ ఉద్యోగం చేసుకుంటూ తన పాపని చదివించుకుంటోందని, ఆ హాస్టల్‌లో వాళ్లందరకూ తెలుసు.

కనుచూపు మేరలో కాలేజ్‌గేట్ దగ్గర నుంచున్న హారతి ఇటుకేసే చూస్తోంది.

లేని ఓపికను కూడగట్టుకుంటూ ముందుకెళ్లేందుకు మొరాయిస్తున్న పాదాలను అతికష్టంమీద కదిలిస్తూ అక్కడికి చేరుకునేందుకు చాలా సమయమే పట్టింది సాహితికి.

''అమ్మా వచ్చేశావా! మరి కాలేజిలో చేరేందుకు ఫీజు'' అంటూ నీరసంగా వున్న తల్లి వదనంకేసి అనుమానంగా చూస్తూ ఆగిపోయింది.

కూతురుకేసి నఖశిఖ పర్యంతం వీక్షిస్తూ -

''ఎంతలో ఎంత మార్పు! బాగా ఎదిగిపోయింది. మెరుపుతీగెలాంటి చక్కదనం, సన్నజాజి పువ్వులాంటి నాజూకుదనం. రెండూ కలబోసిన పుత్తడి బొమ్మలా ముద్దొస్తోంది. అంతా నా పోలికే!''

''ఏంటమ్మా! ఆలోచిస్తూ నించున్నావ్. ఈరోజు ఆఖరోజు. ఇప్పుడు ఏడు వందలు కట్టకపోతే...'' బెంగమూతితో అంటున్న హారతి ముందు బొడ్లోంచి భద్రంగా దాచుకున్న డబ్బును తీసి చూపించగానే ఆనందంతో ఎగిరి గంతేసింది హారతి!

''ఇంటర్‌లో ఏం తీసుకుంటున్నావు తల్లీ!'' అంది సాహితి!

''బైపిసి! డాక్టర్నవుదామనీ...'' అంటూ బుగ్గపై తళుక్కున బ్యూటీస్పాట్ పడేలా నవ్వింది ముసిముసిగా!

అప్పుడే అటువస్తున్న ఓ అమ్మాయిని చూపిస్తూ ''ఇది కమల, నా బెస్ట్ ఫ్రెండ్'' అంటూ తల్లికి పరిచయం చేసింది.

''ఇక వెళ్లొస్తాను హారతీ!'' క్యూ చాలా పెద్దదవుతోంది. త్వరగా వెళ్లి కట్టేయమ్మా'' అంటూ వెనుదిరిగిది.

''అమ్మా! బుక్స్ కొంటానికి డబ్బు తేలేదా!'' అంది దిగులుగా!

''తెస్తానమ్మా త్వరలో డబ్బు తీసుకొస్తాను'' అంటూ వడివడిగా వెళ్లిపోయిందక్కడ్నుండి.

''బుక్స్‌కి ఎంత లేదనుకున్నా ఐదారు వందలకు తక్కువ కాదు.

క్రితం రాత్రి గాయాల్ని మాన్పుకునేందుకు కనీసం ఒక నెలైనా ఇంట్లోపడుకుని రెస్ట్ తీసుకోవాలనుకుంది. కానీ... మళ్లీ ఈ రాత్రినుండే గుర్నాథం కంపెనీకి వెళ్లక తప్పేట్టు లేదు. ఎన్నాళ్లీ ఫ్లెష్ బిజినెస్!

గుండెలు కుళ్లిపోతున్నాయి, నెత్తురు ఆవిరైపోతోంది...

''హారతీ! మీ అమ్మగార్ని చూస్తోంటే నాకు జాలేస్తుందే! ఆమె వచ్చిన ప్రతిసారీ గమనిస్తూనే వున్నాను. అనారోగ్యంతో ఎంత హీనస్థితికి దిగజారిపోతుందో...''

పరిశీలనగా చూసింది వెళ్తున్న తల్లికేసి! గాల్లో దీపంలా రెపరెపలాడుతూ వున్నట్లుగా అస్తవ్యస్తంగా

కదిలిపోతున్న ఆమెను చూసిన హారతి హృదయం ద్రవించింది.

''అదే నేను... బట్టలు కుట్టుకుంటూ బ్రతుకును లాక్కొస్తున్న అమ్మ సంపాదనను ఆశించకుండా అమ్మకు తెలీకుండా సాయంత్రాలు రెడీమేడ్ షాపుల్లో బట్టలు కుట్టడానికి వెళ్తున్నాను.

ఆ డబ్బుతో నా చదువే కాకుండా మా ఇంటిక్కావలసిన సరుకులు పట్టుకెళ్తున్నాను.''

''మరి నాకు టైలరింగ్ రాదుగా'' హారతి అమాయకంగా అడగడంతో -

''నీకొచ్చిన మరేదైనా విద్య నేర్చుకుని మీ అమ్మను కాపాడుకో!'' అంది కమల.

ఇక వెంటనే కార్యాచరణలోకి **దిగిపో**వాలన్న తలంపుతో పేపర్ తీసుకుని **వాంటెడ్** కాలమ్స్‌ని తిరగేసింది. తను ఈ మధ్యనే టైప్ లోయర్ పాసయింది కనుక టైపిస్ట్ కమ్ క్లర్క్ జాబ్ కోసం వెదికింది. గుర్నాథం కంపెనీ... నెలకు రెండువేలు జీతం! ఆశ్చర్యపోయింది హారతి! ఇన్నాళ్లూ తనకి పార్ట్‌టైం జాబ్ చేయాలన్న ఆలోచనే రానందుకు!

ఆ సాయంత్రం అడ్రస్ వెదుక్కుంటూ అక్కడికి చేరింది. అంతా ఆడవాళ్లే వున్నారు. ఇంత మంది ఇంటర్వ్యూలో నేను సెలెక్ట్ కాగలనా! దిగాలుపడింది హారతి! ఒంటరిగా వచ్చినందువల్లనేమో ఆమె గుండెలు గుబగుబలాడసాగాయి.

ఆఖర్న తనకు పిలుపు వచ్చింది.

క్వశ్చన్స్ ఏవీ అడక్కుండానే వెంటనే సెలెక్ట్ అయ్యావని చెబుతూ అడ్వాన్స్‌గా వెయ్యి రూపాయలు చేతికిచ్చారు.

అంత డబ్బు ఒక్కసారిగా అందుకునేసరికి భావోద్వేగంతో వూగిసలాడింది హారతి మనసు.

ఇవ్వాళే డ్యూటీలో జాయినవ్వాలి... ఆమె అంతరంగానికి ఏమాత్రం

## 70 పాటల సినిమా!

భారతదేశ సినీ చరిత్రలో 70 పాటలున్న ఓ సినిమా వుంది! 1930లో రిలీజయిన 'లవకుశ' తమిళ సినిమాలో మొత్తం 70 సాంగ్స్‌ఉన్నాయి. ఈ చిత్రంలోని పాత్రలన్నీ పాటలుపాడడం మరో విశేషం.



- ఎం. రజనీశకుంతల (సికింద్రాబాద్)

అవకాశమివ్వకుండా ఆజ్ఞాపిస్తున్నట్లుగా అంటూ కూర్చోండి మీకు ఏ గది ఇవ్వాలో కనుక్కుని వస్తాను'' అంటూ హడావిడిగా లోనికెళ్లాడు స్వింగ్‌డోర్ తెరచుకుని!

చప్పున తొంగిచూసింది లోనికి!

పెద్ద హాలు... దాని చుట్టు వరుసక్రమంలో అన్ని తలుపులు మూసి వున్న గదులే!

''అబ్బ ఎంత పెద్ద కంపెనీ!'' అనుకుంది గర్వంగా. అందులో తనకు ఉద్యోగం రావడమే ఓ అదృష్టంగా భావించి.

''ఛత్... ఏందిబే ఇదీ! నా దగ్గర వందలు గుంజి, ఇలాంటి బేవార్స్ సరుకునా నాకప్పగించేది!'' గట్టిగా అరుస్తున్నాడెవరో కష్టమర్!

''ఏమైంది సాబ్'' వినయంగా అడుగుతున్నాడు ఆ కంపెనీ చైర్మన్ గుర్నాధం.

''ఏముందీ! గట్టిగా ముట్టుకునేసరికే పుటుక్కుమంది. దెబ్బకు పైకి చేరుకుంది.

''ఏయ్! దాన్ని బయటకీడ్చి, కాలువలో పడేయండి'' అని పనివాళ్లకు పురమాయిస్తూ -

''సాబ్ ఇప్పుడే మరో ఫ్రెష్ స్టాక్‌ని పంపుతాను. అయితే బిల్ మాత్రం డబల్ అవుతుంది''

''డబల్ కాకపోతే త్రిబుల్ ఇస్తానుబే నాకు నచ్చితే'' అంటున్న ఆ మాటలు సన్నసన్నగా వినపడ్డంతో ఏమాత్రం అవగాహనలేని హారతి అదేదో ఆఫీసుగొడవ అని సరిపెట్టుకుంది తనకు తానే!

చుట్టూ గోడకు వ్రేలాడదీసి వున్న అందమైన అమ్మాయిల ఫోటోలను చూస్తూ కూర్చున్నదల్లా గతుక్కుమంటూ ఓ చోట ఆగిపోయిందామె దృష్టి.

అది తన తల్లి వయసులో ఉన్నప్పటి ఫోటో! ఇక్కడెందుకున్నట్లు? అంటే అమ్మకూడా ఉద్యోగం చేసేది ఇక్కడేనా!

తన ఆలోచనలు ఓ కొలిక్కి రాకముందే - గుర్నాధం రాకతో అతడ్ననుసరించక తప్పలేదు.

ఏది ఏమైనా రేప్రొద్దున్నే ఈ డబ్బుతో అమ్మ దగ్గరకెళ్లి - ఆమె ఫోటో తను పన్జేసే కంపెనీలో వున్నట్లు చెప్పాలి' అనుకుంటూ గదిలోకి అడుగుపెట్టింది.

సరిగ్గా పది నిమిషాల క్రితమే - ఈ గదిలోంచి తన కన్నతల్లి శవమై బయటకు ఈడ్చుకెళ్తున్నారనీ, గుర్నాధంలాంటి చీడపురుగులు ఈ సమాజంలో వున్నంతవరకూ, తమ మధ్యతరగతి బ్రతుకులిలాగే ముగిసిపోతుంటాయనీ హారతికి తెలీదు!

